క్లుప్తంగా

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్‌వైర్, ఆయిల్ చోరీ



కాపర్‌వైర్, ఆయిల్ చోరీ చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

త్రిపురారం : మండలంలోని నీలాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఘంటారావు క్యాంపులో ఆదివారం రాత్రి మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి ఆయిల్ కాపర్ వైర్‌ను దొంగిలించారు. సోమవారం ఉదయం స్థానికులు గుర్తించి విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. సుమారు రూ. 3 లక్షలు నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆరు నెలలుగా పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవుతుండడంతో విద్యుత్ శాఖకు తీవ్రంగా నష్టం జరుగుతుంది. పోలీసులు రాత్రి సమయంలో పర్యవేక్షణ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అనుమతి ఉన్న పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

పెద్దవూర : ప్రభుత్వ అనుమతి ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, టై బెల్టులు, యూనిఫాంలు విక్రయిస్తే ఆ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాల నోటీస్ బోర్డుపై తరగతుల వారీగా ఫీజుల వివరాలు, పాఠశాల గుర్తింపు వివరాలు, బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను ఉంచాలని తెలిపారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

నాగార్జునసాగర్ : ఫైలాన్‌కాలనీలో కొద్దిరోజులుగా పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం ఆయా గృహాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని 4ద్విచక్రవాహనాలు, రూ.11,700నగదు, 7మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు విజయపురిటౌన్ ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో కొప్పూరి రమణ, షేక్ ఇమ్రాన్‌భాష, దాసరి హనుమంతు, ఈర్ల రాంబాబు, ఈర్ల రాజశేఖర్, బండారు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, ఉన్నారు.వీరిని విచారించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్ల బోధన

డిండి : అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే విద్యార్థులకు ఈ ఏడాది నుంచి ఆంగ్లలో బోధన చేయనున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మూడేళ్ల నుంచి ఆరేళ్ల మధ్య వయస్సు కలిగిన విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో యూకేజీ, ఎల్‌కేజీకి సంబంధించిన పుస్తకాలు, నోట్‌బుక్స్‌తో పాటు యూనిఫాం కూడా అందించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు ఆమె సూచించారు.

సందీప్ కుటుంబానికి అండగా ఉంటాం

రామగిరి(నల్లగొండ): పోకల సందీప్ కుటుంబానికి అండగా ఉంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తిప్పర్తి మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన పోకల సందీప్ అప్పుల బాధతో సోమవారం ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందీప్ కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పుచ్చకాయల నర్సిరెడ్డి, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం భిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ అకిటి లింగయ్య పోకల శశిధర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

నీట్ ఫలితాల్లో సత్తా చాటిన కేఎల్ఎన్ విద్యార్థులు



మేఘన



అద్విత్‌కృష్ణ

మిర్యాలగూడ : పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల మంగళవారం వెలువడిన ఆలిండియా నీట్ ఫలితాల్లో సత్తా చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ తెలిపారు. బి.మేఘన 5959వ ర్యాంకు, బి.అద్విత్‌కృష్ణ 6124వ ర్యాంకు, బి.అఖిల 6950వ ర్యాంకు సాధించి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారన్నారు. అదేవిధంగా ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లు సాధించే వారు మరో 8 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. సత్తా చాటిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు పీఎల్ఎన్.రెడ్డి, నరేందర్‌రెడ్డి, హన్మంతరెడ్డిలు అభినందించారు..

ఆధిక్యాన్ని చాటిన కాంగ్రెస్

మిర్యాలగూడలో హస్తానికి 62,680 ఓట్ల మెజార్టీ

- రెండో స్థానంలో బీజేపీ
- మూడో స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్



మిర్యాలగూడ : విజయోత్సవ సంబరాల్లో రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఆధిక్యాన్ని చాటుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 50వేల పై చిలుకు ఓట్ల మెజార్టీ సాధించి కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో సుమారు 62వేలకు పైగా మెజార్టీ సాధించింది. గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిన బీజేపీ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం అనూహ్యంగా బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానాన్ని కైవసం చేసుకోని సత్తా చాటింది. మోదీ చరిష్మా బలంగా పనిచేయడం, బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతాడనే సంకేతం రావడంతో బీఆర్ఎస్ శ్రేణులు సైతం బీజేపీ వైపు మొగ్గు చూపారు. దీంతో బీజేపీ నియోజకవర్గంలో 36810 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. నియోజకవర్గంలో గత పదేండ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మాత్రం 28,981 ఓట్లు సాధించి మూడో స్థానానికి పరిమితమైంది.

మిర్యాలగూడ నుంచే కేసీఆర్ ఎన్నికల ప్రచారం పూరించినా..

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వయంగా మాజీ సీఎం కేసీఆర్ తన ప్రచార శంఖారావాన్ని మిర్యాలగూడ నుంచే పూరించిన్పటికీ ఈ ఎన్నికల్లో బొక్కబోర్లా పడింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు 65,239 ఓట్లు రాగా ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 28,981 ఓట్లు పోలయ్యాయి. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గంలో తన సత్తాచాటగా 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పరాజయం పాలవగా పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదామనుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు ఏ మాత్రం పోటీనివ్వకపోగా మూడో స్థానానికి దిగజారింది. అయితే మాజీ సీఎం కేసీఆర్ తన ఎన్నికల ప్రచారం పోరుబాట కార్యక్రమాన్ని మిర్యాలగూడ నుంచే ప్రారంభించగా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సైతం పలుమార్లు ప్రచారంలో పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపాలని ప్రయత్నించినప్పటికీ పలువురు ముఖ్య నాయకులు పార్టీని ఫిరాయించడం వంటి సమస్యలతో పార్టీ సతమతమైంది. కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారానికి రాకపోయినప్పటికీ జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితోపాటు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్ని తానై తన కుమారుడు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం జిల్లా వ్యాప్తంగా తిరిగి పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేస్తూ చిన్న అవకాశాన్ని వదలకుండా ఓట్ల రూపంలో మలుచుకోవడంతో పార్లమెంట్ ఎన్నికల్లో మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి 99490 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాత్రం రఘువీర్‌రెడ్డికి సమీపంలో కూడా లేకపోగా కనీసం రెండో స్థానాన్ని కూడా దక్కించుకోకపోవడంతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశను నింపింది. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సైదిరెడికి మిర్యాలగూడ నియోజకవర్గంలో 3042 ఓట్లు రాగా ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో అనూహ్యంగా 36810 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి ఓటు బ్యాంకును పెంచుకోవడంతో బీజేపీ క్యాడర్‌లో నూతన ఉత్సాహం నెలకొంది.

రౌండ్	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్
1	5126	1204	1968
2	5375	871	2534
3	4538	2093	1492
4	4162	2562	1011
5	5179	3353	757
6	5179	2759	668
7	5156	3137	848
8	4743	2780	1141
9	6155	3486	1348
10	5862	2956	1591
11	5361	2108	1830
12	5221	1666	1767
13	5298	1391	2062
14	5270	1301	1634
15	4953	908	1396
16	5293	801	1666
17	6135	1515	1788
18	5930	1237	1903
19	4554	682	1577
మొత్తం	99490	36810	28981

నోటాకు మొత్తం - 654

దేవరకొండలో కాంగ్రెస్‌కు 58,679 ఓట్ల మెజార్టీ

- ద్వితీయ, తృతీయ స్థానాల్లో బీఆర్ఎస్, బీజేపీలు
- గత పార్లమెంట్ ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్‌కు పెరిగిన ఓట్లు

దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్‌కు జైకొట్టారు.. గత ఎన్నికల్లో పోలైన ఓట్లతో పోల్చితే ఈ సారి కాంగ్రెస్‌కు సుమారు 30వేల పైచిలుకు అధికంగా ఓట్లు పోలయ్యాయి. గత నెల 13న జరిగిన లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని విజయం వరించింది. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు చేపట్టారు. 328 పోలింగ్ బూత్‌లు ఉన్న దేవరకొండ నియోజకవర్గం ఓట్ల లెక్కింపుకు గాను 24 రౌండ్లు పట్టింది. మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి తన ఆధిక్యతను కనబర్చారు. మొదటి రౌండ్ ప్రారంభం మొదలు 24 రౌండ్లు పూర్తయ్యే సరికి తన సమీప ప్రత్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిపై 58వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు.

నియోజకవర్గంలో ఇలా..

దేవరకొండ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2,62,480 ఓట్లు ఉండగా 1,85,310 ఓట్లు పోలయ్యాయి. దీంతో నియోజకవర్గ పరిధిలో 70.60శాతం పోలింగ్ నమోదైంది. కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో 84.49శాతం ఓట్లు పోలయ్యాయి. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి 1,00,079 పైచిలుకు ఓట్లు పోలు కాగా బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 41,400, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 30,526 ఓట్లు పోలయ్యాయి. కాగా కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి దేవరకొండ నియోజకవర్గంలో 58,679 ఓట్ల ఆధిక్యాన్ని కనబర్చారు. ఇదిలా ఉంటే 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి దేవరకొండ సెగ్మెంట్ నుంచి 71,689 ఓట్లు పోలయ్యాయి. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహారెడ్డికి 67,122 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థికి 9,546 ఓట్లు పోలయ్యాయి.

రౌండ్ల వారీగా పోలైన ఓట్లు

రౌండ్	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్
1	4508	1630	1943
2	4135	1720	2173
3.	4468	1723	2349
4.	3828	1113	1639
5.	4138	955	2460
6.	6030	2382	1956
7.	4994	3802	1016
8.	4838	1778	1799
9.	4109	2179	1678
10	4006	1349	2303
11	4078	1496	1581
12	4644	916	1842
13	3999	855	1930
14	3552	750	1762
15	4888	1310	1892
16	4065	612	1905
17	4330	745	1897
18	4058	775	1727
19	2611	492	745
20	4447	1008	1609
21	4823	1163	1464
22	4467	1026	1799
23	3311	486	1300
24	1752	261	631
	1,00,079	30,526	41,400

విద్యార్థులు తైక్వాండో నేర్చుకోవాలి



పోటీలో బెల్ట్స్ సాధించిన విద్యార్థులు

మిర్యాలగూడ : విద్యార్థులు చదువుతోపాటు తైక్వాండో(మార్షల్ ఆర్ట్స్) నేర్చుకోవాలని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ లీమా మేరీ అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో గోలి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తైక్వాండోలో శిక్షణ ఇవ్వగా మంగళవారం విద్యార్థులకు కలర్ బెల్ట్ శిక్షణ ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎ.ప్రవీణ్‌కుమార్‌లు 25 మంది విద్యార్థులకు కలర్‌బెల్ట్స్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేరి మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మరక్షణకు దాడుల నుంచి మహిళలకు తైక్వాండో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దవూర : కోదండాపురం 132 కేవీ సబ్ స్టేషన్ నుంచి ప్రభుత్వ నీటి సరఫరా పంపింగ్ స్టేషన్ సుంకిశాల వరకు విద్యుద్దీకరణ పనుల వల్ల బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ బి. దానయ్య మంగళవారం తెలిపారు. దీంతో పర్వేదుల 32కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఫీడ ఫీడర్లు, పొట్టిచెల్మ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ పర్వేదుల ఫీడర్, 11 కేవీ రామన్నగూడెం ఫీడర్, 11కేవీ మేఘా కంపెనీ ఫీడర్లకు బుధవారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. దీంతో ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని నీమానాయక్‌తండా, ఊరబాయితండా, రామన్నగూడెం, రామన్నగూడెంతండా, పొట్టివానితండా, ఏనేమీదితండా, పొల్తీతండా, తంగెళ్లతండా, మల్లెవానికుంటతండా, పూల్యాతండా, జయరాంతండా, పర్వేదుల, సుద్దబావితండా, పోలేపల్లి, పీఏపల్లి మండలంలోని నంభాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

సోదరుడి మెజార్టీని అధిగమించిన రఘువీర్‌రెడ్డి

- సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 76,488 ఓట్ల ఆధిక్యం
- గత అసెంబ్లీ ఎన్నికల్లో జైవీర్‌రెడ్డికి 55849 ఓట్ల మెజార్టీ
- రెండో స్థానంలో బీజేపీ

హాలియా : నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కుందూరు రఘువీర్‌రెడ్డి తన సోదరుడు ప్రస్తుత సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి కంటే ఎక్కువ మెజార్టీని సాధించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తన సోదరుడు జైవీర్‌రెడ్డికి సాగర్ నియోజకవర్గంలో 55849 ఓటు ఓట్ల సాధించి రికార్డును సృష్టించగా పార్లమెంట్ ఎన్నికల్లో కుందూరు రఘువీర్‌రెడ్డి 76488 ఓట్ల ఆధిక్యతను సాధించి సోదరుడి మెజార్టీని అదిగమించాడు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తన వారసుడు కుందూరు జయవీర్‌రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనతో విస్తృత ప్రచారం నిర్వహించి తన తనయుడు విజయానికి కృషి చేయగా అదే నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన తన పెద్ద కుమారుడు కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం ఆహర్నిశలు కృషి చేశాడు. ఈ ఎన్నికల్లో కుందూరు రఘువీర్‌రెడ్డి రాష్ట్ర చరిత్రలో అత్యధిక మెజార్టీని సాధించే దిశగా మాజీ మంత్రి జానారెడ్డి ముఖ్యభూమిక పోషించాడు. పార్లమెంట్ ఎన్నికల్లో సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 175944 ఓట్లు పోలు కాగా అందులో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి 107092 ఓట్లు పోలైయ్యాయి. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 30604 ఓట్లు, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 24988 ఓట్లు పోలైయ్యాయి. నోటాకు 679 ఓట్లు పోలైయ్యాయి. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి సాగర్ నియోజక వర్గంలో తన సమీప ప్రత్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కంటే 76488 ఓట్ల ఆధిక్యతను సాధించారు. 2019 మేలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్‌రెడ్డికి 71820 ఓట్లు పోలు కాగా బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహారెడ్డికి 68125 ఓట్లు పోలైయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాగర్ నియోజకవర్గంలో తన సమీప బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహారెడ్డి కంటే 3695 ఓట్ల అధిక్యతను సాధించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి గార్లపాటి జితేంద్రకుమార్‌కి 4917 ఓట్లు పోలు కాగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 24988 ఓట్లు వచ్చాయి. గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మంచి ఫలితాలను రాబట్టారు.

సాగర్ నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వివిధ పార్టీలకు వచ్చిన ఓట్లు

రౌండ్	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్
1	4995	1409	1429
2	3925	1475	1135
3	4173	1542	1103
4	4494	1398	1582
5	5211	1712	1029
6	5798	1958	1235
7	5377	1864	721
8	4513	622	969
9	5563	1762	603
10	4885	1671	827
11	5197	1464	1235
12	6014	1311	1682
13	4851	1447	1293
14	3707	1382	874
15	5238	1358	1503
16	5031	1310	981
17	5420	1221	1073
18	4376	1228	1134
19	5484	1841	1960
20	4821	1210	1104
21	4030	1264	829
22	3989	1553	687
మొత్తం	107092	30,604	24,988

నోటాకు మొత్తం - 679

ఎస్పీ బాల సుబ్రహ్మణ్యానికి నివాళి

రామగిరి(నల్లగొండ): ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటు అని ఎన్జీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు కవి డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు. సిలివేరు సాహితీ కళాపీఠం ఆధ్వర్యంలో ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం జయంతి వేడుకలను మంగళవారం ఎన్జీ కళాశాలలో నిర్వహించారు. బాల సుబ్రహ్మణ్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సిలివేరు లింగమూర్తి, డాక్టర్ సాగర్ల సత్తయ్య, దాసరి లింగస్వామి, యర్ర దేవదాసు, చొల్లేటి నరసింహ, దొంత శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



తిరుమలగిరి : ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని హాలియా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని రంగుండ్ల తండా, తూటిపేటతండా, గాత్ తండాల్లో అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోనే అనుభవజ్ఞులైన లెక్చలర్లతో విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రైవేట్ కళాశాలలు చేసే ప్రచార ఆర్భాటాలకు మోసపోకుండా ప్రభుత్వ కళాశాలలవైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు వర్కాల ఆదిరెడ్డి, వెంకట్‌నాయక్, బాలరాజు తదితరులు ఉన్నారు.

ట్యాంకు చుట్టూ చెట్ల తొలగింపు



ట్యాంకు చుట్టూ పిచ్చి మొక్కలు, కంప చెట్లను తొలగించిన సిబ్బంది

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని పాత బస్తీ హిందూపూర్‌లో మున్సిపాలిటీకి చెందిన మంచి నీటి ట్యాంక్ చుట్టూ పిచ్చి మొక్కలు, కంప చెట్లను మంగళవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. అనంతరం కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ మాట్లాడుతూ మంచినీటి ట్యాంక్‌ను ఇప్పటి వరకు రెండు సార్లు శుభ్రం చేయించినట్లు తెలిపారు. ట్యాంక్ ద్వారా వెళ్తున్న వార్డుల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. నేడు కూడా ట్యాంక్‌ను మరోసారి శుభ్రం చేస్తామని, గురువారం నుంచి ట్యాంక్ ద్వారా తాగు నీటిని అందిస్తామన్నారు. మంచి నీటి ట్యాంక్‌ల వద్ద ఎలాంటి ఆగడాలకు చోటు లేకుండా అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రమాదకరంగా 'వై జంక్షన్'



ప్రమాదకరంగా ఉన్న హాలియా వైపు వెళ్లే సర్వీసు రోడ్డు



పెద్దవూర వైపు బీటీ వేయకుండా వదిలేసిన రహదారి

- కోదాడ- జడ్చర్ల రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డు
- ఫ్లై ఓవర్ కోసం వదిలేసిన రోడ్డు
- రోడ్డు దాటుతుండగా ప్రమాదాలు

పెద్దవూర : మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది. గత ఏడాదిన్నర కిందట మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి, నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారులు కొండమల్లేపల్లి నుంచి పెద్దవూర మండల కేంద్రం వరకు ఒకే రహదారిగా ఉంది. వై జంక్షన్ నుంచి ఈ రహదారులు వేరవుతాయి. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ జాతీయ రహదారి పనులు మొత్తం పూర్తయ్యాయి. చిన్న వాగుపై ఒకవైపు వంతెనను సైతం నూతనంగా నిర్మించారు. కాగా ఈ ప్రదేశంలో భవిష్యత్‌లో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను మండల కేంద్రంలో సెంటర్ నుంచి మిర్యాలగూడెం రోడ్డులో మొత్తం కిలోమీటర్ మేర ఫ్లైఓవర్ నిర్మించేందుకు రెండు వైపులా సర్వీస్ రోడ్డును వేసి మధ్యలో రోడ్డును అలాగే వదిలివేశారు. కాని ఇప్పటివరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టలేదు. మిర్యాలగూడ వైపు నుంచి వచ్చే రోడ్డు రెండు వైపులా సర్వీస్ రోడ్లు వేసి మధ్యలో ఫ్లైఓవర్ నిర్మించే ప్రదేశంలో అలాగే వదిలేశారు. రోడ్డు విశాలంగా ఉండటంతో పాటు కొత్తగా వేయడంతో వాహనాలు అతివేగంగా వస్తుంటాయి. సర్వీస్ రోడ్డు ప్రారంభమయ్యే ప్రదేశంలో వాహనదారులకు దగ్గరకు వచ్చేదాకా మధ్యలో రోడ్డు వేయని విషయం కనిపించడం లేదు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రమాద హెచ్చరిక బోర్డులు సైతం కిందపడిపోవడంతో వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. గత సంవత్సరం క్రితం రాత్రి సమయంలో ద్విచక్ర వాహన దారుడు నేరుగా వెళ్లి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. చాలా మంది ఇలాగే వెళ్లి ప్రమాదాల బారిన పడి గాయాల పాలైన సంఘటనలు కోకొల్లలు. సర్వీస్ రోడ్డు ప్రారంభమయ్యే ప్రదేశంలో మధ్యలో ఫ్లైఓవర్ నిర్మాణానికి వదిలేసిన రోడ్డుకు అడ్డంగా ప్రమాద హెచ్చరిక బోర్డులతో చిన్నపాటి గోడను గాను, మట్టిని గాని పోసినా ప్రమాదాలను కొంతవరకు తగ్గించే వీలు ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



మిర్యాలగూడ : విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



త్రిపురారంలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



రఘువీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పెద్దవూర జెడ్పీటీసీ, తదితరులు



అడవిదేవులపల్లిలో..

మిర్యాలగూడ : నల్లగొండ ఎంపీగా కుందూరు రఘువీర్‌రెడ్డి 5,62,830 ఓట్ల మెజార్టీతో గెలుపొంది దేశంలోనే రెండో అత్యధిక మెజార్టీ సాధించిన అభ్యర్థిగా నిలిచారు. దీంతో మిర్లాయగూడ పట్టణంలోని రామచంద్రగూడెం నుంచి ఎన్ఎస్‌పీ క్యాంప్‌గ్రౌండ్ వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ తన విజయం కోసం శ్రమించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. భారీ మెజార్టీ ఇచ్చిన నల్లగొండ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, స్కైలాబ్ నాయక్, చలపతిరావు, జగ్గారెడ్డి, శంకర్‌రెడ్డి, ఇబ్రాయిల్ పాల్గొన్నారు.

త్రిపురారం : నల్లగొడ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి సోమవారం ప్రకటించిన ఫలితాల్లో భారీ మెజార్టీతో విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో ఆ పార్టీ కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ స్వీట్లు పంచున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీని సాధించడంపొ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యకర్తలు, నాయకులు బాణా సంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరాకుల చిన రామయ్య, గోపగాని హనుమంతు, బండి అంజనేయులు, ఇట్టే కోటేశ్వర్‌రావు, బండి వెంకటనారాయణ, కూరాకుల గోపినాథ్, సైదయ్యలతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నిడమనూరు : నల్లగొడ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి సోమవారం ప్రకటించిన ఫలితాల్లో భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ఖాఖపురంలో కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చుతూ స్వీట్లు పంచుకున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల కంటే ఎంపీ ఎన్నికల్లో 13 వేలకు పైగా ఓట్లు సాధించినట్లు దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి దేశంలోనే ఐదో అతిపెద్ద విజయంగా నమోదు కావడంతో నందికొండలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఊట్లపెల్లి మాజీ సర్పంచ్ వాసుదేవుల సత్యనారాయణరెడ్డి తదితరులు జైవీర్‌రెడ్డిని సీనియర్ నాయకులు జానారెడ్డిని కలిసి వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేశారు. నందికొండ హిల్‌కాలనీలోని జానారెడ్డి నివాసంలో జెడ్పీమాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి జానారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శిరీషా మోహన్‌నాయక్, నర్సింహారావు, శంకర్, ఉంగరాల శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.